ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 142 | శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 | పేజీలు -6 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

## ఉచిత పథకాలపై సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం..
- పేదలకు అవసరమైన కనీస అవసరాలు కల్పించాల్సిందే..
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళ నాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితి గతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే (మిగతా 2లో)

## భవిష్యత్తును మలిచే అద్భుత శక్తి ఏఐ



- మానవ అభివృద్ధిలో ఏఐది కీలక భూమిక
- భారత్‌లో ఏఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది..
- మేక్ ఇన్ ఇండియా సామర్థ్యాన్ని పెంచే దిశగా ముందడుగు..
- ప్రపంచంలో ఆరోవంతు జనాభా కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది..
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని నరేంద్ర మోడీ...

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ 2లో



## నెయ్యి టెండర్ల గుట్టు విప్పిన జగన్



- చంద్రబాబు హయాంలోనే ఇందాపూర్ డెయిరీకి అర్హతలు..
- రూ.320 నుంచి రూ.658కి పెరిగిన కేజీ నెయ్యి ధర..
- డిస్‌క్వాలిఫై అయిన సంస్థకు మళ్లీ అవకాశం..
- భోలే బాబా అసలు పేరు హర్ష్ ఫ్రెష్ డెయిరీ ..
- హెరిటేజ్‌తో భాగస్వామ్యం ఉంది..
- రిజెక్ట్ అయిన ట్యాంకర్ల నెయ్యి లడ్డూలో వినియోగం..
- సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్‌లో కీలక అంశాలు..
- శాసన మండలిలో చర్చకు అడ్డుకట్ట ఎందుకు?
- మాజీ సీఎం వైయస్ జగన్...

**తాడేపల్లి(తెలుగోడు),ఫిబ్రవరి 19 :**
చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలోనే ఇందాపూర్ డెయిరీ టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి ప్రవేశించిందని తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ నెయ్యి టెండర్ల వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2015లో కేవలం రూ.278కే నెయ్యి సరఫరా చేసిన ఇందాపూర్ డెయిరీకి అదే సంవత్సరంలో అర్హత కల్పించారని గుర్తుచేశారు. ల్యాబ్ రిపోర్టులు ప్రతికూలంగా రావడంతో 2016లో ఆ సంస్థను డిస్‌క్వాలిఫై చేసినప్పటికీ, మూడు నెలల్లోనే 2016 ఏప్రిల్ 26న మళ్లీ అర్హత కల్పించారని వెల్లడించారు. 2018 నవంబర్ 27న ఇందాపూర్ డెయిరీకి టెండర్ దక్కగా, కేజీ నెయ్యి రూ.321కే ఆర్డర్ ఇచ్చారని చెప్పారు. 2024లో మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇందాపూర్ డెయిరీకి 2025 డిసెంబర్ 16న మరోసారి టెండర్ ఖరారైందన్నారు. గతంలో రూ.320కి అమ్మిన కేజీ నెయ్యి ఇప్పుడు రూ.658కి అమ్ముతోందని జగన్ ఆరోపించారు. ఇందాపూర్ డెయిరీని 2026 ఫిబ్రవరి 10 వరకు హెరిటేజ్‌కు మ్యానిఫ్యాక్చరింగ్ సంస్థగా చూపించారని, విషయం బయటపడిన తరువాత (మిగతా 2లో)

## క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ 139 కోట్లు

### రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం

### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్ల నిధులు మంజూరు చేశామని... దాంట్లో రూసా కింద రూ.55 కోట్లు ఖర్చు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తీసుకుంటున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ చుట్టు పక్కల ఎక్కవ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ స్జబెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేషన్‌లపైనా శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో పేర్కొన్నారు.సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను 50 శాతం పెంచే ఉద్దేశం ఉందా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ప్రశ్నించారు. వీరంతా చాలా తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వారి జీతభత్యాలు పెంచాలని, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పార్థసారధి కస్తూరిబా బాలికా విద్యాలయాలపై మాట్లాడారు. కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో ఆడపిల్లలకు గొప్పగా విద్యనందిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ (మిగతా 2లో)

## ఉప్పాడ తీర ప్రాంతం అభివృద్ధికి ప్రాధాన్యత

### అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు

### ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని డిసిఎం పవన్ అన్నారు.

## ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు




- జైపూర్‌లో ఐఏఎస్ వికాస్ మర్మత్ వివాహానికి హాజరు..
- అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మతో ప్లీనరీలో పాల్గొననున్న సీఎం..
- కేంద్ర మంత్రి జితిన్ ప్రసాదతో కలిసి ఆర్థిక వృద్ధిపై చర్చలు..
- టీసీఎస్ ప్రతినిధులతో ఏఐ యాక్సిలరేటర్స్ అంశంపై సమావేశం..
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం రౌండ్ టేబుల్‌లో అశ్విని వైష్ణవ్, బోర్కె బ్రెండేతో చర్చలు..
- యూకే ప్రతినిధులతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ సంస్థలతో భేటీలు

**అమరావతి(తెలుగోడు),ఫిబ్రవరి 19 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ముందుగా జైపూర్ చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లేలా కార్యక్రమాన్ని ఖరారు చేశారు. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహానికి హాజరయ్యేందుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు విజయవాడ నుంచి జైపూర్‌కు బయలుదేరనున్నారు. జైపూర్‌లోని వృందావన్ ప్యాలెస్‌లో జరిగే వివాహ వేడుకలో పాల్గొని రాత్రికి అక్కడే బస చేయనున్నారు.శుక్రవారం ఉదయం జైపూర్ నుంచి బయలుదేరి ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ (మిగతా 2లో)

## రాష్ట్ర రాజ్యసభ సీటుపై బిజెపి వ్యూహం

- పార్లమెంట్ రెండో విడతలో జమిలి, పునర్విభజన బిల్లులపై దృష్టి...
- అయిదు రాష్ట్రాల ఎన్నికల ముందు జాతీయ స్థాయి లెక్కలు..
- కేంద్ర కేబినెట్ విస్తరణకు సమాయత్తం..
- ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ..
- కూటమి ఫార్ములా ప్రకారం టీడీపీకి రెండు స్థానాలు..
- తెరపైకి క్రిష్ణమాదిగ ...



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా భారతీయ జనతా పార్టీ రాజ్యసభ రాజకీయాల్లో కొత్త లెక్కలు ప్రారంభించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాల్లో జమిలి ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక బిల్లులను ముందుకు తీసుకురావాలనే వ్యూహంతో కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి ప్రతిష్ఠాత్మకంగా మారుతున్న నేపథ్యంలో జాతీయ స్థాయి రాజకీయ సమీకరణాలపై దృష్టి కేంద్రీకరించింది. కేంద్ర కేబినెట్ విస్తరణ అవకాశాలు కూడా (మిగతా 2లో)

## వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్



- అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు
- ఏటా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు..
- మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు..
- ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల..
- ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం..
- వైసీపీ పాలనకన్నా వందరెట్లు కూటమి పాలనే బెటర్ అనేకితాబు
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో 2లో

# వైసీపీ నెవర్ ఎగైన్ ... కూటమి వన్స్ ఎగైన్

(మొదటి పేజి (తరువాయి)

భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించు కోవాలని సూచించారు.కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందం టూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, రాయలసీమ ప్రాజెక్టులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ్ర÷ర్ అయ్యారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ డాక్యుమెంట్లను మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ రిప్లైలో 'ఒక్క ఓటు.. వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరద్ధరణకు రూ.11 వేల కోట్లు,విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్,పూర్వోదయ స్కీం,రాయలసీమ హార్టికల్చర్ హబ్,అమరావతికి క్వాంటమ్ వ్యాలీ,విద్యుత్ ఛార్జీల తగ్గింపు, వేలాది కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లుఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఎ÷-లాంట్,ఒక్క ఓటు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు, కేవలం మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు, ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ - నీవా కాల్వల ద్వారా .కృష్ణా జలాలు, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత, రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకంలక్షల కోట్ల సంక్షేమం,20 లక్షల ఉద్యోగాల కల్పనకు రోడ్ మ్యాప్, లక్షల కోట్ల అభివృద్ధి,పోర్టులు, ఎయిర్ పోర్టులు,ఇంటింటికి తాగు నీటి కనెక్షన్లు,గుంతల్లేని రోడ్లు వంటివన్నీ చేయగలిగామని వివరించారు. పయ్యావుల సమాధానం ఇస్తుండగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.

# రాజ్యసభ సీటుపు బిజెపి వ్యూహం

(మొదటి పేజి (తరువాయి)

చర్చలో ఉండటంతో రాజ్యసభ స్థానాల కేటాయింపుపై హైకమాండ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.ఏపీ నుంచి త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో కూటమి పార్టీల మధ్య స్థానాల పంపకంపై చర్చలు వేగం పుంజుకున్నాయి. ఇప్పటికే కూటమి ఫార్ములా ప్రకారం రెండు స్థానాలు తెలుగుదేశం పార్టీకి, ఒక్కో స్థానం బీజేపీ, జనసేనకు దక్కేలా ప్రాథమిక అవగాహన ఏర్పడినట్లు సమాచారం. టీడీపీ నుంచి సానా సతీష్‌కు మరోసారి పదవిని కొనసాగించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రెండో స్థానం కోసం ఆ పార్టీలో పోటీ నెలకొంది.జనసేన కోటాలో లింగమనేని రమేష్ పేరు బలంగా వినిపిస్తోంది. అయితే బీజేపీ మాత్రం ఈ సీటును కేవలం రాష్ట్ర స్థాయి పరిమితిలో కాకుండా జాతీయ రాజకీయ లెక్కల ఆధారంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఆర్ క్రిష్ణయ్య, పాకా వెంకట సత్యనారాయణలకు రాజ్యసభ అవకాశాలు కల్పించిన నేపథ్యంలో మరోసారి సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.బీజేపీ కోటాలో మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. జీవీఎల్ నరసింహారావు గతంలో ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విశాఖపట్నం నుంచి పోటీ చేసే ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ పొత్తుల కారణంగా ఆ అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో ఆయనకు మరోసారి రాజ్యసభ అవకాశం కల్పించే అవకాశాలపై చర్చ సాగుతోంది.

ఇక సామాజిక వర్గాల సమీకరణ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుతో కొత్త రాజకీయ లెక్కలు మొదలయ్యాయి. ఈ క్రమంలో మంద కృష్ణ మాదిగ పేరు బలంగా వినిపిస్తోంది. దళిత వర్గాల్లో ప్రభావం కలిగిన నాయకుడిగా ఆయనకు రాజ్యసభ అవకాశం కల్పిస్తే జాతీయ స్థాయిలో సందేశాత్మక నిర్ణయంగా ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై పేరు కూడా వినిపిస్తున్నప్పటికీ, ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో మంద కృష్ణ మాదిగ వైపే హైకమాండ్ మొగ్గు చూపుతున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం.మొత్తంగా ఏపీ రాజ్యసభ సీటు కేవలం రాష్ట్ర రాజకీయాలకు పరిమితం కాకుండా జాతీయ వ్యూహంలో భాగంగా మారింది. త్వరలోనే బీజేపీ హైకమాండ్ తుది నిర్ణయం ప్రకటించే అవకాశం ఉండటంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

(మొదటి పేజి (తరువాయి)

2026లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఉదయం 9.30 గంటలకు 'ఏఐ యాక్సిలరేటర్స్, ఫ్యూయలింగ్ ఇండియాస్ ఎకనామిక్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించే ప్లీనరీ సమావేశంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొంటారు.

సదస్సు సందర్భంగా రాష్ట్రంలో ఏఐ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన కీలక ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. ఐబీఎంతో కలిసి ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు శిక్షణ కల్పించేలా ఒప్పందం జరగనుంది. క్వాంటం, ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కోసం యూనిసీసీ సంస్థతో చర్చలు జరుగనున్నాయి. అలాగే క్వాంటం ఏఐ విశ్వవిద్యాలయం స్థాపన దిశగా ఎన్ఐఈఎల్ఐటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నారు.రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ఏర్పాటు కోసం ఐఐటీ మద్రాస్తో ఒప్పందం కుదరనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు పై ప్రకటన చేయనున్నారు. అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీధర్ గాంధీతో సమావేశమవుతారు.

మధ్యాహ్నం 12 గంటలకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొంటారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అంశంపై జరిగే ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి చర్చించనున్నారు.మధ్యాహ్నం 1.30 గంటలకు యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో సమావేశమవుతారు. బ్రిటన్ ఏఐ, ఆన్‌లైన్ సేఫ్టీ విభాగం మంత్రి కనిష్క నారాయణ్, భారత్‌లో యూకే హై కమిషనర్ లిండి కెమరాన్, వాతావరణం--సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్టర్ కౌన్సెలర్ శాలీ టేలర్ తదితరులతో వివిధ రంగాల సహకారంపై చర్చలు జరుపనున్నారు.

అనంతరం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకోనున్నారు

# అప్పుల లెక్కలోనూ అసత్య ప్రచారం

అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :

అప్పుల లెక్కల్లో కూడా చంద్రబాబు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. 2014 కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లని.. బాబు దిగిపోయే నాటికి రూ.3లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు చేశారని మాజీ సీఎం జగన్ అన్నారు. తాము దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లని.. కానీ.. రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా అని ప్రశ్నించారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పెన్షన్ అని మరొక హామీ ఇచ్చారని.. రాష్ట్రంలో 50 నుంచి 59 ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారన్నారు.. ఈ మూడు బ్జడెట్లలో మూడు ప్రధాన హామీలకు అతీగతీ లేదన్నారు.. సూపర్ ఎ÷-లాప్ అయిన సినిమా చూపించి సూపర్ హిట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు.. ప్రతీ నెల పబ్లిక్ మీటింగ్ పెట్టి ప్రతీ మీటింగ్‌కి 25 వేల పెన్షన్లు కట్ చేస్తున్నారు.. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పెన్షన్లు 66,34,372.. ఈనెల చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు 60, 96,108.. ఐదు లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు.. ఈనెల ఇచ్చిన మొత్తం 2,632 కోట్లు.. ఏడాదికి కావాల్సింది 31,584 కోట్లు.. ఈ ఏడాది బ్జడెట్ పెన్షన్ కోసం చేస్తున్న ఖర్చు 27, 719 కోట్లు.. ఈ డబ్బు మొత్తం 53, 50, 115 పెన్షన్లకు మాత్రమే సరిపోతుంది.. మరి మిగతావాళ్ళవి ఏం చేస్తారు.. దాదాపు ఏడు లక్షల పెన్షన్లకు కేటాయింపులు ఎలా చేస్తారు.. తల్లికి వందనం పేరిట మరో మోసం.. రాష్ట్రంలో జఆఎ÷ూఇ డేటా ప్రకారం మా హయాంలో బడికి పోయే పిల్లలు 87, 41,885 పిల్లలు.. ఒక్కొక్కరికీ 15 వేల చొప్పున ఇస్తే 13, 112 కోట్లు ఖర్చు అవుతుంది.. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం 8,456 కోట్లు.. దాదాపు 20 లక్షల మంది పిల్లలకు ఎగగొట్టారు.. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు అయినా వెళ్లవచ్చు అని చెప్పారు.. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉంటే 5 సర్వీసులకు పరిమితం చేశారు.. ఉచిత గ్యాస్ అని మరో మోసం.. రాష్ట్రంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ 1.59 కోట్లు.. ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు.. ఏడాదికి మొత్తం నాలుగు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్జడెట్‌లో కేటాయించింది 2600 కోట్లు.. గ్యాస్‌లో కూడా బాకీ పెట్టారు.. వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ అన్నారు.. మా హయాంలో చెప్పిన దాని కన్నా పెంచి ఇచ్చాం.. కేంద్రం ఇచ్చేది కాకుండా మేము 20 వేలు ఇస్తామని చెప్పారు.. 10,717 కోట్లు ఏడాదికి రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి ఇవ్వాలి.. మొత్తం రెండేళ్లకు ఒక్కొక్కరికీ 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 వేలు ఇచ్చారు.. చాలా మందికి పథకం ఎగరగొట్టారు.. వ్యవసాయ మంత్రి 6300 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెప్తున్నారు.. 21 వేలు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు ఇచ్చారు.. వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా కౌలు రైతుకు సున్నా.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 17 సార్లు విపత్తులు సంభవించాయి.. చంద్రబాబు పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకం అందుబాటులో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. వైసీపీ హయంలో క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం వల్ల 54.55 లక్షల మంది రైతులకు జరిగిన మేలు 7802 కోట్లు.. గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని జగన్ వివరించారు..

# క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ 139 కోట్లు

(మొదటి పేజి (తరువాయి)

పాఠశాలల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం 79 శాతం ఉత్తీర్ణత ఉన్న స్కూళ్లు త్వరలో 90 శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని కస్తూరిబా బాలికా విద్యాలయాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంత వేతనం చెల్లిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ జీతాలు ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉందని, ఈ అంశాలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి లోకేశ్. త్వరలోనే వాటిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. డీఎస్సీలో కర్నూలు జిల్లాకు అదనపు ఉపాధ్యాయులను శాంక్షన్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీని జాబ్ క్యాలెండర్ కింద విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. గతంలో క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయా అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అసెంబ్లీలో ప్రశ్న లేవనెత్తారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని అడిగారు ఎమ్మెల్యే. దీనిపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సమాధానం ఇస్తూ.. క్రైస్తవ ఆస్తుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని అనుకుంటున్నానని... ఎందుకు ఐదేళ్ల పాటు ఆ క్రైస్తవ భవన్ పూర్తిచేయలేదని ప్రశ్నించారు. ఎందుకు ఆయన తనహయంలో నిధులు ఇవ్వలేదని అడిగారు. ఇప్పుడు కూటమి వచ్చింది కనుక త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తేస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం జరుగుతున్నందున జెరుసలేం యాత్రకు ఆస్కారం లేకుండా ఉందని మంత్రి ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# భారత్ విప్లవాత్మక మార్పులు

## ఏఐ సదస్సులో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్




న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 19 :

డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమికాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

# ప్రజల లక్ష్యాన్ని సాధించే దిశగా..


**సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం**

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సీఎం, మంత్రులకు అభినందన**

**తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి**

**కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సీఎం, మంత్రుల భేటీ**

**మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు**



న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 19 :

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను

# సుప్రీం సీరియస్

(మొదటి పేజి (తరువాయి)

సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# భవిష్యత్తును మలిచే అద్భుత శక్తి ఏఐ

(మొదటి పేజి (తరువాయి)

ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# టెండర్ల గుట్టు విప్పిన జగన్

(మొదటి పేజి (తరువాయి)

2026 ఫిబ్రవరి 15న వెబ్‌సైట్‌లో కోమ్యానిఫ్యాక్చరింగ్‌గా మార్చారని పేర్కొన్నారు. అదే సమయంలో హెరిటేజ్ ఫుడ్స్ హెడ్ ఫిబ్రవరి 14న రాజీనామా చేశారని తెలిపారు.భోలే బాబా అసలు పేరు హర్ష్ ఫ్రెష్ డెయిరీ అని, 2018 జూన్ 26న టీటీడీ బోర్డు టెక్నికల్ క్వాలిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. భోలే బాబా ప్లాంట్‌ను స్వయంగా పరిశీలించినట్లు బోర్డు తీర్మానంలో పేర్కొన్నారని వివరించారు. 2018 మార్చి 6న 82 వేల కేజీల నెయ్యి సరఫరాకు ఆర్డర్ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. రిజెక్ట్ అయిన ట్యాంకర్ల నెయ్యి లడ్డూ ప్రసాద తయారీలో వాడినట్టు సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్లు జగన్ తెలిపారు. 2025 జూలై 25న పంపిన నాలుగు ట్యాంకర్లు ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో లడ్డూ తయారీలో ఉపయోగించారని సిట్ నివేదిక చెబుతోందన్నారు.అన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగితే వైఎస్సార్సీపీకి ఎలా సంబంధం ఉంటుందని ప్రశ్నించారు. 2014 నుంచి జరిగిన పరిణామాలను పరిశీలిస్తే అన్ని కనెక్షన్లు చంద్రబాబువైపే ఉంటాయని వ్యాఖ్యానించారు. హెరిటేజ్‌పై శాసన మండలిలో చర్చ జరగనివ్వడం లేదని ఆరోపించారు. దేవుడి ప్రసాదంతో అబద్ధాలు, మోసాలు చేయడం తగదని జగన్ మండిపడ్డారు

# ఉదయ్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

న్యూఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 19 :

వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్‌రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ జీఎం సుమన్ సర్కార్‌కు వివేకా కుమార్తె సునీత లేఖ రాశారు. బెయిల్‌పై ఉన్న ఉదయ్ కుమార్‌ను ఇప్పుడు మళ్లీ ఎలా విధుల్లోకి తీసుకుంటారని ప్రశ్నించారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్నప్పటికీ.. ఉదయ్ కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంలో స్థానిక యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆమె పేర్కొన్నారు. శాఖాపరమైన దర్యాప్తును వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఉదయ్ కుమార్ రెడ్డి ప్రవర్తన, సీబీఐ అధికారిపై ఆయన చేసిన ఫిర్యాదుపై కూడా విచారణ జరగాలని విజ్ఞప్తి చేశారు. దయ్ కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేయడంలో 11 నెలలు జాప్యం చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సునీత కోరారు. ఏప్రిల్ 2023 నుంచి చేసిన చెల్లింపులపై పూర్తి స్థాయి ఆడిట్ చేయాలన్నారు. ఉదయ్ కుమార్‌రెడ్డిపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను 15 రోజుల్లో తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. హత్య కేసులో నిందితుడిపై చర్యలు తీసుకోవడంలో స్థానిక యంత్రాంగం విఫలమవడంపై సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలో జాప్యం, పాలనాపరమైన లోపాలపై తాను అవసరం అయితే విజిలెన్స్, న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని లేఖలో సునీత హెచ్చరించారు. వైఎస్ సునీత గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'మా తండ్రి హత్య కేసులో ఏ6 అయిన గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డి సుమారు 500 రోజులు జైల్లో ఉన్నారు. అలాంటి వ్యక్తిపై యురేనియం కార్పొరేషన్ ఎందుకు చర్యలు చేపట్టలేదు. బెయిల్‌పై ఉన్న ఉదయ్ కుమార్‌ను ఇప్పుడు మళ్లీ ఎలా విధుల్లోకి తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఇలా ఎప్పుడూ జరగలేదు. 495 రోజులు జైల్లో ఉంటే యూసీఐఎల్ సంస్థలో ఎలాంటి సెలవు పెట్టాడు. ఎందుకు చర్యలు చేపట్టలేదు. ఈ విషయంపై సీఎం చంద్రబాబును కలిసి వివరిస్తాను' అని అన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



హిందూపురం (తెలుగోడు), ఫిబ్రవరి 19 :

ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం భూమి పూజ, శంకుస్థాపన చేశారు. తొలుత లేపాక్షి మండలం మనేంపల్లిలో రూ.2.60 కోట్లతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డుకుబాలకృష్ణ భూమి పూజ చేశారు. స్వయంగా ప్రొక్లెయిన్ ఆపరేట్ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మండలంలోని పులమతి చెరువులో పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఇటీవల హంద్రీనీవా నీటితో నియోజకవర్గంలోని చెరువులను నింపిన నేపథ్యంలో ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు.సేవా కార్యక్రమాలతో, తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తీరిక లేకుండా గడుపుతున్నారు. అయితే తాజాగా హిందూపూర్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన బాలయ్య అక్కడ పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. జనంతో మమేకమై కాలనీల్లో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఓ అభిమాని, మహిళా కార్యకర్త కోరిక మేరకు ఆమె నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ప్రారంభించారు. అనంతరం అక్కడే టీ తాగి అక్కడకు వచ్చిన వారితో సరదాగా మాట్లాడారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది.



విద్యార్థులకు హానర్స్ అవార్డు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

## గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గేట్స్ హానర్ అవార్డుల పంపిణీ వేడుక

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రతిష్ఠాత్మక "గేట్స్ హానర్ అవార్డుల ప్రధానోత్సవం" అట్టహాసంగా జరిగింది. అకాడమిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన ఎం.బి.ఎ, ఎం.సి.ఎ మరియు డిప్లొమా విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పురస్కారాలు అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదికపై అవార్డు స్వీకరించిన విద్యార్థుల కళ్లలో ఆనందం, ఆత్మవిశ్వాసం మెరిశాయి. తల్లిదండ్రులు తమ పిల్లల విజయాలను ప్రత్యక్షంగా చూసి గర్వంతో కళ్లు చెమ్మగిల్లించారు. "మా కృషికి లభించిన ఈ గుర్తింపు మరింత ఉన్నత శిఖరాలను చేరుకునేలా ప్రేరణనిస్తోంది" అని విద్యార్థులు తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తును మలచడంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు కళాశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీ.కే. పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏఓ ఇంతియాజ్ తో పాటు విభాగాధిపతులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



బెళుగుప్ప సచివాలయంలో ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు, అధికారులు

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
బెళుగుప్ప గ్రామ సచివాలయంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెళుగుప్ప సొసైటీ చైర్మన్ కంచిరాముడు, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, సచివాలయం సర్వేయర్ వినోద్, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ భార్గవి, పర్వీన, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం.ధనుంజయ, ధనుంజయ రెడ్డి,తిప్పేస్వామి, ఎఫ్ఏ శివ, యర్రగుడి ఎర్రిస్వామి,అమర్ లు పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ ఐక్యతను చాటేందుకు మొగల్ సామ్రాజ్యాన్ని తుది ముట్టించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటాల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొన్నారన్నారు..

## నేడు ఎంపీపీ, వైస్ ఎంపీపీల ప్రమాణస్వీకారం

**రోళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఇటీవల నూతనంగా ఎన్నుకోబడ్డ ఎంపీపీ సుమ, వైస్ ఎంపీపీ లు లింగరాజు, సౌమ్య, ల ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈనెల 4 న ఎంపీపీ, వైస్ ఎంపీపీ ల పదవులకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఎంపీపీ గా హులికుంట ఎంపీటీసీ సుమ ను ఎన్నుకోగా వైస్ ఎంపీపీ లుగా గుడ్డుగురికి ఎంపీటీసీ లింగరాజు వైస్ ఎంపీపీ 1 గా రోళ్ల -1 ఎంపీటీసీ సౌమ్య ను వైస్ ఎంపీపీ 2 గా ఎన్నుకొన్న విషయం తెలిసిందే. వారి ప్రమాణస్వీకారం శుక్రవారం చేపట్టడానికి అధికారులు ఏర్పాట్లు చేసారు.



ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఆర్ఎస్ఎస్. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి

*శివాజీ మహరాజ్ చిత్రపటం ఊరేగింపు*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
యాడికి మండల కేంద్రంలో గురువారం ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ ఐక్యతను చాటేందుకు మొగల్ సామ్రాజ్యాన్ని తుది ముట్టించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటాల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యాడికి పట్టణంలోని వివిధ హిందూ సంఘాలు ఆర్ఎస్ఎస్ ల ఆధ్వర్యంలో చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి ప్రత్యేక వాహనంలో చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద నుండి వందలాది మంది హిందూ బంధువులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విశ్వహిందూ పరిషత్ నాయకులు చెన్నకేశవ స్వామి ఆలయ వద్ద నుండి గాంధీ సర్కిల్ మీదుగా కెనరా బ్యాంక్ పాత పోలీస్ స్టేషన్ సర్కిల్ లాలాల వీధి మైన్ బజార్ పెద్దమ్మ కట్ట మీదుగా చెన్నకేశవ స్వామి ఆలయ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్. ఆర్ఎస్ఎస్ నాయకులు కొట్టే గంగాధర్. రాజశేఖర్. శ్రీనివాసులు రాజు తిరుపర లక్ష్మయ్య. రఘు రాముడు.రాజేష్ తోపాటు పలువురు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఆర్ఎస్ఎస్. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
ఆర్ఎస్ఎస్, హిందూ ఐక్యవేదికల ఆధ్వర్యంలో గుత్తిలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ ఐక్యతను చాటేందుకు మొగల్ సామ్రాజ్యాన్ని తుది ముట్టించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటాల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని గుత్తి పట్టణంలోని వివిధ హిందూ సంఘాలు, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి వందలాది మంది హిందూ బంధువులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గాంధీ చౌక్ మీదుగా తాడిపత్రి రోడ్ లోని రాజీవ్ గాంధీ సర్కిల్ తిరిగి ఆర్టిసి బస్టాండ్



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న హిందూ ఐక్యవేదిక నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న హిందూ ఐక్యవేదిక నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు

కర్నూలు రోడ్డు మీదుగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్రికే మధుసూదన్ గుప్తా హిందూ ఐక్యవేదిక నాయకులు రియల్ ఎస్టేట్ గోపాల్ మొకం శ్రీకాంత్, ఆర్ఎస్ఎస్ నాయకులు చింతపండు వెంకటరమణ మల్లికార్జున మంజునాథ్ జనసేన గుత్తి మండల అధ్యక్షులు పోతురాజు చిన్న వెంకటేసు నాగరంగ ప్రసాద్ గోరంట్ల నాగయ్య, టిడిపి నాయకులు రామకృష్ణ, పలువురు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బజరంగద్దళ్ కార్యకర్తలకు నిర్వాహకులు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

# మహోన్నతుడు ఛత్రపతి శివాజీ

## హిందూ మహిళల రక్షణకు విశేష కృషి .. పామిడిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతోత్సవాలు..

**పామిడి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి ఛత్రపతి శివాజీగా ఖ్యాతిని పొందిన శివాజీ రాజేభోంస్లే మహోన్నతుడని భావసార క్షత్రియ సమాజ్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ 396వ జయంతోత్సవాలను పురస్కరించుకుని భావసార క్షత్రియ కులస్థులు గురువారం ఆయన చిత్రపటాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. శివాజీ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు



ఛత్రపతి శివాజీకి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న భావసార క్షత్రియులు



ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ గోమాత రక్షణ, హిందూ మహిళల రక్షణకు ఛత్రపతి శివాజీ విశేష కృషి చేశారన్నారు. హరహర మహాదేవ అంటూ యుద్ధరంగంలో విజృంభిస్తూ శత్రువులను అంతమొందించిన వీరుడని కొనియాడారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దనే నేర్చుకున్నాడన్నారు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షున్నంగా అధ్యాయనం చేస్తూ యుద్ధతంత్రాలలో నిష్టాతుడై సకల విద్యలు తెలుసుకున్న ఛత్రపతి శివాజీ మరాఠా సామ్రజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెట్టారని తెలిపారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భావసార క్షత్రియ కులస్థులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ 396 జయంతి

## సంఘసంస్కర్త గోపాలకృష్ణ గోఖలే 111వ వర్ధంతి

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనములో గురువారం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబకర్, కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి, గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఛత్రపతి శివాజీ, గోపాలకృష్ణ గోఖలే చిత్ర పటాలకు అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కక్తలు మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యానికి ఎదురు లేని చక్రవర్తిగా పేరు గాంచిన శివాజీ ముఖ్యంగా నలుగురు గురువుల శిక్షణలో అత్యంత పరాక్రమవంతుడు, ధైర్య వంతుడు, మేధావి అయ్యారన్నారు. 16 సంవత్సరాల వయసులోకత్తి పట్టి తురక శత్రురాజ్యాలపై గెరిల్లా పద్ధతిలో యుద్ధం చేసి అనేక కోటలను గెలిచారన్నారు.
గోపాలకృష్ణ గోఖలే మహారాష్ట్రకు చెందిన భారత స్వాతంత్ర్య సమర యోధుడని, లాలా లజపతి రాయ్, అనిబిసెంట్ వంటి నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటం సాగించారన్నారు. భారతీయ విద్యా వ్యవస్థను ఎంతగానో విస్తరింప చేసి ,దాని ద్వారా మొబైల్ లైబ్రరీలు, పాఠశాలలు ఏర్పాటు చేశారుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్,



జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్,ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి,చెన్నారెడ్డి, శామ్యూల్, విజయ భాస్కర్ రెడ్డి, నారాయణ శెట్టి,దేవదాసు, ఓబులేసు, నరసింహులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

## అదాని సిమెంట్ యాజమాన్యం ఉదారత.. దాతకు సన్మానం..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం అదాని సిమెంట్ సంస్థ పాఠశాల క్రీడాకారుల కు క్రీడా సామాగ్రి అందించారు. గురువారం యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోయరెడ్డిపల్లె వద్ద ఉన్న అదాని సిమెంట్ సంస్థ ఉద్యోగి రామ్ రాజ్ (సి ఎస్ ఆర్ ) విద్యార్థుల కోసం క్రికెట్, బ్యాట్స్, హెల్మెట్, వికెట్స్, వాలీ బాల్స్, నెట్, టీ షర్ట్స్ పాఠశాల సిబ్బందికి అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు తెలిపారు . పాఠశాలలో క్రీడా స్ఫూర్తి కలిగిన విద్యార్థులు ఉన్నప్పటికీ పిల్లలకు సరిపడా క్రీడా సామాగ్రి లేనందువలన ఈ విషయాన్ని గతంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్



యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా వస్తువులు ఇచ్చిన అదాని సిమెంట్ ఉద్యోగి రామ్ రాజ్ సి ఎస్ ఆర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



విద్యార్థులకు క్రీడాకారులకు సంబంధించిన కిట్లను అందిస్తున్న అదాని సిమెంట్ సంస్థ ఉద్యోగి రామ్ రాజ్

శ్రీనివాస్ యాదవ్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గరికి వెళ్లి సి ఎస్ ఆర్ దృష్టికి తీసుకెళ్లి మా పాఠశాలకు క్రీడా మెటీరియల్ సహాయం చేయాలని కోరగా వారు అందుకు స్పందించి మెటీరియల్ అందజేయడమైనది. వీరి సహకారానికి కృతజ్ఞతగా శ్రీనివాస్ యాదవ్ శాలువాతో అదాని సిమెంట్ సంస్థ ఉద్యోగి రామ్ రాజ్ (సి ఎస్ ఆర్ ) ను సత్కరించి భవిష్యత్తులో మా పాఠశాలకు మరిన్ని సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రవికుమార్, వారిస్, పీడీలు చంద్రకళ శివశంకర్, రాజు రాజశేఖర్ నాయుడు శ్రీదేవి జయలక్ష్మి మంజుల వాణి పాల్గొన్నారు.



బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో పాములు ఉన్న దృశ్యం

## బాబోయ్. పాములు..

### బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో ప్రత్యక్షం.. భయాందోళనలో పోలీసులు ...

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో పాముల బెడద ఎక్కువయింది. గురువారం మధ్యాహ్న సమయంలో డ్యూటీలో ఉన్న పోలీసులు చేతులు కడుక్కోవడానికి బాత్రూం సింక్ వద్దకు వెళ్లగా అక్కడ పాము కనిపించడంతో భయాందోళన చెందారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ చుట్టూ పాత పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకోవడం, చెత్తాచెదారం పేరు కోవడంతో ఎప్పుడు ఎక్కడ విషపు పురుగులు, పాములు బయటకు వస్తాయోనని పోలీస్ లు భయం భయంగా విధులను నిర్వహిస్తున్నారు. రెండు రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్ లో ను, బయట, పాములు కనిపిస్తూనే ఉన్నాయి. పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న శిథిలావస్థకు చేరుకున్న పాత క్వార్టర్స్ ను తొలగిస్తే కొంతవరకు పాముల బెడద తప్పుతుంది..



బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో పాములు ఉన్న దృశ్యం

## విజన్ పాఠశాలలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
యాడికి మండల కేంద్రం లోని విజన్ పాఠశాలలో గురువారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యం పూర్తిగా హిందుస్థాన్ ను ఆక్రమించుకుంటున్న తరుణంలో ఒక నిప్పు కనికలాగా చత్రపతి శివాజీ వచ్చి , గేరిల్లా యుద్ధ తంత్రంతోను ,నైపుణ్యంతోను , వీరోచితంగా పోరాడి ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క శక్తి , యుక్తులను చాటి చెప్పారని , ఆయన పరమత సహనం కలవాడని , మహిళల పట్ల ఏ విధంగా నడుచుకోవాలో అందరికీ ఆదర్శప్రాయుడు అయినాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




విజన్ పాఠశాలలో శివాజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు టెంకాయల విక్రయాలకు బహిరంగ వేలం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల (తిరునాల) సందర్భంగా బహిరంగ టెంకాయలు విక్రయాల కోసం వేలం పాట దేవాలయ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శివ లక్ష్మి చెన్నకేశవ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 24 నుండి మార్చి 10 వరకు టెంకాయలు విక్రయించేందుకు విక్రయ హక్కును శుక్రవారం ఉదయం 10 గంటలకు శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించే బహిరంగ వేలంలో షరతులకు లోబడి పాల్గొనవచ్చు అన్నారు. వేలంలో పాల్గొను ప్రతి పాటదారుడు ముందుగా రూ. 5000 డిపాజిట్ చెల్లించాలి. అన్నారు.. దేవస్థానానికి అప్పు వున్నవారు, లావాదేవీలున్న వారు వేలములో పాల్గొనరాదు అన్నారు. పాటదారుడు పాట ముగిసిన వెంటనే మొత్తం డబ్బు చెల్లించి రశీదు పొందాలి అన్నారు. డిపార్టుమెంట్ అధికారులు నిర్దేశించిన స్థలంలో మాత్రమే టెంకాయలు విక్రయించాలి అన్నారు. ఏ కారణం చూపకనే ఈ వేలం నిలుపుదల చేయుటకుగాని వాయిదా వేయుటకుగాని సరైన పాట రాని యెడల రద్దుపరచుటకు గాని డిపార్టుమెంట్ వారికి పూర్తి అధికారం ఉంటుంది అన్నారు. వేలంవిక్రయహక్కు కాల పరిమితి ఈనెల 24 నుండి మార్చి 10 వరకు మాత్రమే. హెచ్చుపాటదారుడు టెంకాయి కొనుగోలు చేయు భక్తులతో సామరస్యంగా శాతియుతంగా వ్యవహరించాలి అన్నారు.



శివలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం



భక్తులకు మజ్జిగ అందజేస్తున్న దృశ్యం

## శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మజ్జిగ పంపిణీ

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చిన్న రథోత్సవం వద్ద మాజీ సర్పంచ్ కుమారస్వామి కుమారుడు నరసింహ గౌడ్ భక్తాదులకు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. తనకు ఉద్యోగం వస్తే శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం వద్ద పూజలు చేయించి, భక్తాదులకు మజ్జిగ అందజేస్తానని మొక్కుకున్నారు. బెంగళూరు నిమన్స్ ఆసుపత్రిలో ఉద్యోగం రావడంతో భక్తాదులకు మజ్జిగ అందజేసినట్లు తెలిపారు.



సేవలాల్ జయంతికి జనసేన నాయకులు రంగస్వామిని ఆహ్వానిస్తున్న బద్రి నాయక్

## సేవలాల్ జయంతికి ఆహ్వానం

*బీజేపీ మండల అధ్యక్షుడు బద్రి నాయక్ ..*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** ఈనెల 25న మడకశిర పట్టణంలో నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకలకు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త టి రంగస్వామిని బీజేపీ మండల అధ్యక్షుడు, గోరు బంజారా నియోజకవర్గ అధ్యక్షులు బద్రి నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగస్వామిని అయన సన్మానించారు.

## రేపు మడకశిర నియోజకవర్గం కుంచిటిగ ఒక్కలిగ సంఘ సమావేశం

*మాజీ గౌరవ అధ్యక్షులు హలకూరు కాంతరాజు ..*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మడకశిర పట్టణ సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుంచిటిగ వక్కలిగ కళ్యాణమండపంలో శనివారం ఉదయం 10 గంటలకు కుంచిటిగ వక్కలిగ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నియోజకవంర్గ కుంచిటిగ వక్కలిగ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు హలకూరు కాంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ కుంచిటిగ వక్కలిగ సంఘం కార్యవర్గ కాలపరిమితి గత నెలలో ముగిసినందున కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడంపై ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు. నియోజకవర్గంలోని కుంచిటిగా వక్కలిగ కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావాలని హలకూరు కాంతరాజు కోరారు.





కేక్ కట్ చేసి తినిపించుకొంటున్న దృశ్యం

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*ఎస్ఐ గౌతమి ..*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మండలంలోని హిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ 399వ జయంతి వేడుకలను గురువారం పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి పురవీధులలో ర్యాలీగా బస్టాండ్ వరకు వెళ్లి బస్ స్టాండ్ లో శ్రీ చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకంతో పాటు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు,ఈ సందర్భంగా మహారాజు చరిత్రను విలువలతో కూడిన విద్య విన్యాసాలను, ముఖ్యంగా ఆయన చేసిన గొరిల్లా యుద్ధం గురించి హిందూ మతం మనుగడ కోసం ఆయన చేసినటువంటి గొప్ప గొప్ప కార్యక్రమాలన్నిశీటిని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గౌతమి హిందూ పరిషత్ సభ్యులు విశ్వనాథ్,పట్టాభిరామ్ రంగస్వామి,ఉదయ్ కుమార్,బాలరాజు,రాజు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



నినాదాలు చేస్తున్న హిందూ పరిషత్ సభ్యులు

# రాత్రి వేళల్లో గస్తీ పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలి

## కొత్తచెరువు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** కొత్తచెరువు అప్ గ్రేడ్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రిజిస్టర్లు, కేసు రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతి, స్టేషన్ పరిధిలో నేరాల పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసు దర్యాప్తు చట్టబద్ధమైన విధానంలో, సాక్ష్యాధారాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని చిన్న విషయాన్నీ నిర్లక్ష్యం చేయకుండా తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.

రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ సతీష్ కుమార్



పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, పేకాట, మట్కా, గంజాయి వంటి అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అక్రమాలు, అవినీతి చర్యలకు ఎలాంటి అవకాశం ఉండకూడదని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఎవరైనా సిబ్బంది వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో చట్టం, శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలతో సమన్వయం కొనసాగించాలని సూచిస్తూ, ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం, పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం పుట్టపర్తి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని కూడా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వాహణలో క్రమశిక్షణ, నిబద్ధత ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని సూచించారు. సిబ్బంది తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మారుతి శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిగుబ్బలో ఉద్రిక్తత

## సీఐ శివరాముడు తీరుపై టిడిపి నేతల నిరసన ..

**ముదిగుబ్బ (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** ముదిగుబ్బ మండల కేంద్రంలో గురువారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీఐ శివరాముడు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలిపారు. ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమపై అనవసర కేసులు నమోదు చేస్తున్నారని వారు విమర్శించారు.

ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేయకుండానే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, తరచూ స్టేషన్‌కు పిలిపించి వేధింపులకు గురిచేస్తున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. బైండోవర్, కౌన్సిలింగ్ పేరుతో కూటమి కార్యకర్తలను మానసిక ఒత్తిడి కలిగిస్తున్నారని తెలిపారు. పట్టా భూమిలో ఇల్లు నిర్మిస్తున్న సుధాకర్, విశ్వనాథ్‌లపై వచ్చిన ఫిర్యాదుతో విచారణ లేకుండానే కేసు నమోదుచేసి వారిని స్టేషన్‌కు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ ఘటనతో ఆగ్రహించిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.

ఉద్రిక్త పరిస్థితులతో ధర్మవరం పోలీస్ అధికారి ఫోన్ ద్వారా టిడిపి



స్టేషన్ ఆవరణలో నిరసన తెలుపుతున్న టిడిపి కార్యకర్తలు



ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న టిడిపి నాయకుడు

నాయకులతో మాట్లాడి విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. 2025 మహాశివరాత్రి సందర్భంగా సంకేపల్లి పరసలో జరిగిన ఘటనలో నేర చరిత్రలేని టిడిపి నాయకులపై కేసులు నమోదుచేసి ఇప్పటికీ వేధిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ముదిగుబ్బ గేట్ కొట్టాల వద్ద ఎలాంటి సంఘటన జరగకపోయినా వైసిపి వారి ఫిర్యాదు మేరకు టిడిపి కార్యకర్తలను పిలిపించి హింసించారని పేర్కొన్నారు. ఇటీవల మహాశివరాత్రి సందర్భంగా సంకేపల్లి వీరనారాయణ స్వామి పరసలో రాజకీయ ఫ్లెక్సీలు, డీజే సౌండ్ సిస్టమ్‌లు నిషేధించాలని కమిటీ సభ్యులు పోలీసులు మొదట నిర్ణయించినప్పటికీ కొందరు వైసిపి కార్యకర్తలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఘటన సిఐ కి తెలిసినా పట్టించుకోలేదని తెలిపారు. వీరనారాయణ స్వామి ఉత్సవంలో వైసిపి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వాహనం రాక సందర్భంగా అడ్డుగా ఉన్నారని ఆరోపిస్తూ టిడిపి కార్యకర్తలపై సీఐ ఆదేశాలతో పోలీసులు లాఠీచార్జ్ చేసి గాయపరిచారని తెలిపారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తుమ్మల నాయుడు తెలిపారు.

ఈ ఘటనలపై జిల్లా ఎస్పీ స్పందించి సీఐపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి వారు డిమాండ్ చేశారు. మండలంలో శాంతి భద్రతలు కాపాడాలని కోరారు.

# మడకశిర ప్రజల నీటి సమస్యకు పరిష్కారం చూపండి

## తక్షణ సహాయంగా రూ.5 కోట్లు ఇవ్వండి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను మార్చండి.. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి మడకశిర సమస్యలు.. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మడకశిర నియోజకవర్గం కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఉందని, సముద్ర మట్టానికి సుమారు 2వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల నియోజకవర్గంలో తాగు, సాగు నీటి సమస్య దశాబ్దాలుగా తీవ్రమైందని శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిర నియోజకవర్గ ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించేందుకు తక్షణ సహాయం క్రింద రూ.5కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కోరారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం శాసనసభలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను సూటిగా, స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మడకశిర ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడానికి 20నెలల





కాలంలో 200 బోర్లు వేయించామని వివరించారు. భూగర్భ జలాలు లేకపోవడంతో ప్రతి గ్రామంలోనూ ఈ సమస్య ఉండడం వల్ల సమస్య పెద్దగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించడానికి అత్యవసర నిధులు రూ.5కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాలు, ఒక మున్సిపాలిటీలో ఉన్న ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల మీదుగా ఉన్న 11కేవీ, 33కేవీ విద్యుత్ వైర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ వైర్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని శాసనసభ వేదికగా కోరారు.

# ఆర్డీటీ సమస్యకు త్వరలో పరిష్కారం

## కేంద్ర హోంమంత్రితో మాట్లాడా.. ముఖ్యమంత్రి చంద్రబాబు.. ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఎం.ఎస్.రాజు, సురేంద్రబాబు..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** అనంతపురం జిల్లా ప్రజలకు అనేక సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థ సమస్య అతి త్వరలోనే పరిష్కారం అవుతుందని ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఎం.ఎస్.రాజు, అమిలినేని సురేంద్రబాబు,కు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ కు సంబంధించిన విషయం కేంద్రం వద్ద పెండింగ్ ఉందని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని అసెంబ్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఆర్డీటీ సమస్య పరిష్కారాన్ని



అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యేలు

ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, అనంతపురం జిల్లా ప్రజలకు ఆర్డీటీ చాలా ముఖ్యమైనది. ఆర్డీటీని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆర్డీటీ సంస్థ విషయాన్ని కేంద్రంతో ఇప్పటికే పలుమార్లు చర్చించామని, . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సమస్య పట్ల సానుకూలంగానే ఉన్నారన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీడీవో గంగాధర్, ఎంఇఓ కృష్ణమూర్తి

## నరసంబూది అక్షర ఆంధ్ర కేంద్రం సందర్శన

*ఎంపీడీవో గంగాధర్..*

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మండల పరిధిలోని నరసంబూది గ్రామంలోని అక్షరాంధ్ర కేంద్రాలను ఎంపీడీవో గంగాధర్, ఎంఇఓ కృష్ణమూర్తి రాజు గురువారం . గ్రామంలోని వయోజనులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు.15 నుండి 59 సంవత్సరాలు లోపు వయస్సు గల వారు అలాగే వయోజనులకు 2029 నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో చదవడం వ్రాయడం జీవన నైపుణ్యాలు తదితర వాటిని నేర్పించడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్ తోపాటు ఎంఈఓ కృష్ణమూర్తిరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

*యూనిట్ ఇంచార్జ్ ఎం.వి. గురునాథ్..*

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో మండల పరిధిలోని హల్లికెర పంచాయతీ ముత్తేపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందని యూనిట్ ఇంచార్జ్ ఎం.వి.గురునాథ్ తెలిపారు. 15 రోజుల నుంచి తాగు నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో స్థానిక సర్పంచ్ పట్టించుకోక పోవడం వలన గ్రామ మహిళలు నీటి కోసం ఒక కిలోమీటర్ దూరంగా ఉండే రైతు పొలాల బోరు బావుల దగ్గర నుంచి నీళ్లు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బంది పడేవారు. ఇది గమనించిన స్థానిక పంచాయతీ టీడీపీ యూనిట్ ఇంచార్జ్ ఎం.వి.గురునాథ్ విషయాన్ని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దృష్టికి తీసుకెళ్ళారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అగళి మండలం టీడీపీ నాయకుల సహకారంతో టీడీపీ ప్రభుత్వం నుంచి బోర్లకు మరమ్మతు చేయించారు. దీంతో నీళ్లు పుష్కలంగా వస్తున్నాయి. ఫలితంగా గ్రామస్తుల తాగునీటి సమస్య తీరింది. నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పండుమల తిప్పేస్వామి,॰ మండల పార్టీ నాయకులకు రిష్కారమైంది. ముత్తేపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బోర్లకు మరమ్మతు చేయడంతో పుష్కలంగా నీరు వస్తున్న దృశ్యం

## పాఠశాలల తనిఖీ

*ఎం ఇ ఓ శ్రీధర్ ..*

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మండల పరిధిలోని అలుపనపల్లి ప్రాథమిక పాఠశాల ను గురువారం ఎం ఇ ఓ శ్రీధర్ సందర్శించారు. పాఠశాల కి సంబంధించిన ఎం డి ఎం రిజిస్టర్ , టీచర్ హ్యాండ్ బుక్స్ , ఎగ్జామ్స్ బుక్లేట్స్ , ఎఫ్ ఎల్ ఎన్ రోజు వారి వైస్ ప్లానింగ్ ను పరిశీలించారు. అలాగే విద్యార్థి వర్క్ బుక్స్ , కరెక్షన్ పరిశీలించారు. వర్కుబుక్స్ నీ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేసి ,హ్యాండ?బుక్ ఆధారంగా టీచింగ్ చేయాలని తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా ఎంతమంది విద్యార్థులు స్కై , మౌనంటైన్ , స్ట్రీమ్ లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారు.అలాగే మండలం లో నీ అన్ని పాఠశాలలు ఎంతమంది విద్యార్థులు ఏ ఏ స్థాయిలో ఉన్నారో రికార్డు మెయింటైన్ చేయాలని తెలిపారు. అదేవిదంగా రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక ను పరిశీలించారు.



వర్క్ బుక్‌లను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్
విద్యార్థులు ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్

## కుటుంబంలో విషాదం నింపిన మద్యం అలవాటు ఉరేసుకుని భర్త ఆత్మహత్య

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :** మద్యం సేవించి వస్తుండడంతో భార్యభర్తల మధ్య తలెత్తిన కలహాలు చివరకు ఒక కుటుంబంలో విషాదాన్ని నింపాయి. బత్తలపల్లి మండలంలోని గంటాపురం గ్రామంలో భర్త ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, బెంగళూరుకు చెందిన సాకే భువిరాజ్ (32) కు బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామానికి చెందిన వెన్నెలతో ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. వీరు గత ఎనిమిదేళ్లుగా గంటాపురం గ్రామంలోనే నివాసముంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భువిరాజ్ బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వెన్నెల పొలం పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించేదని పోలీసులు తెలిపారు. భువిరాజ్ మద్యం సేవించి రావడంతో భార్యభర్తలు గొడవపడ్డారు. మూడు రోజుల క్రితం జరిగిన గొడవ అనంతరం వెన్నెల తన చిన్నమామ ఇంటికి వెళ్లి ఉంటోంది. ఈ నేపథ్యంలో భార్యను ఇంటికి రమ్మని భువిరాజ్ కోరినప్పటికీ ఆమె రాకపోవడంతో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న భువిరాజ్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం ఉదయం ఇంటి తలుపులు తెరవకపోవడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా భువిరాజ్ విగతజీవిగా కనిపించాడని చెప్పారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న భువిరాజ్



కెనరా బ్యాంక్ గాంధీనగర్ శాఖ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉద్యోగులు

## కెనరా బ్యాంక్ గాంధీనగర్ శాఖ ప్రారంభం

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
కెనరా బ్యాంక్ ఎమ్మిగనూర్ గాంధీనగర శాఖ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులూగా తిరుపతి కేంద్ర కార్యాలయం జనరల్ మేనేజర్ ఐ.పి. మితంతయ్య, ప్రాంతీయ కార్యాలయం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మితంతయ్య మాట్లాడుతూ బ్యాంకు వ్యాపార వివరాలు, ప్రోడక్ట్స్, డిజిటల్ సేవలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున వినియోగదారులు హాజరయ్యారు . శాఖ సిబ్బంది బ్యాంక్ అందించే సేవలను కొనియాడారు. చివరగా శాఖ సిబ్బంది అందరు కలిసి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు ఆర్వోను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ జేఆర్.యన్ శిరీష మేనేజర్ యు. రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ శ్వేత, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు .



సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న నేతలు

## సీఎం సహాయ నిధితో ప్రజలకు ఆర్థిక భరోసా

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
రాష్ట్ర ప్రజలకు సీఎం సహాయ నిధితో ఆర్థిక భరోసా ఇస్తోందని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి అన్నారు. గురువారం రామకుప్పం, బందార్లపల్లి పంచాయతీల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఇటీవల వివిధ అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్సలు పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా బాబు, సునందమ్మ, ఇమాంబి, బాబు ప్రసాద్ లకు 4,32,300 రూపాయల చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఆర్థిక భరోసా అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతాపతి, మైనార్టీ జిల్లా నేత సలాం సాబ్, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ మునిరెడ్డి, ఆస్పత్రి డైరెక్టర్ విజయ రెడ్డి, నేతలు ఆనందప్ప, బాలరాజు, సుబ్రి, మురళి, మురళీమోహన్,అల్లి శీన, ఆదిల్, మంజునాథ్, రమేష్ రెడ్డి, చాంద్ బాషా, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

### హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసిన మహానుభావుడు శివాజీ.. కోసిగిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ..



ప్రసంగిస్తున్న ముఖ్య అతిథులు కుమారి హారిక మంజునాథ్, సురేంద్ర జీ

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
భారత దేశంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని,హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసిన మహా వీరుడని ఆయన జీవితం యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని ధార్మిక ఉపన్యాసకులు కుమారి హారిక మంజునాథ్, కర్నూల్ జిల్లా విభాగ్ ప్రచారక్ సురేంద్ర జీ అన్నారు. గురువారం నాడు కోసిగి కోసిగయ్య తేరు బజార్ మైదానంలోలో ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రక్తదార శిబిరం నిర్వహించారు. దాదాపు 50 మందికి పైగా యువకులు రక్త దానం చేశారు. సభ ప్రాంగణం వద్ద శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు, దేవుడు కంటే దేశమే ప్రధామని తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆయన జీవితం యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. భారత దేశంలో ఛత్రపతి శివాజీ చరిత్ర ఒక ప్రత్యేక అధ్యయమని హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసిన మహా వీరుడని వారు కొనియాడారు. ప్రజా రాంజకంగా రాజ్యాన్ని పాలించి ఆధ్యాత్మిక తను కలిగి ముందుకు సాగారన్నారు. అనంతరం ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో వేలాది మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.



బహిరంగ సభకు హాజరైన హిందూ బంధువులు



చత్రపతి శివాజీ విగ్రహం ఊరేగిస్తున్న దృశ్యం

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
అమరాపురం వినాయకనగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో మరాఠా యోధుడు మహారాష్ట్ర నిర్మాత హిందువుల ఐక్యత కోసం పాటుపడిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాత పంచాయతీ కార్యాలయము నుండి గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# శ్రీ గంగాదేవి జాతరకు ముందస్తు పారిశుద్ధ్యం చర్యలు

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం గ్రామపంచాయతీ పరిధిలోని మజరా గ్రామం బాపురం గ్రామంలో శ్రీ గంగాదేవి జాతర సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. గురువారం సర్పంచ్ బసమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ రహదారుల వెంట పేరుకుపోయిన చెత్తాచెదారం, దిబ్బలను తొలగించారు. ముఖ్యంగా రథోత్సవ మార్గాన్ని శుభ్రపరచి, పరిశుభ్ర వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బసమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ గంగాదేవి జాతర వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, ఉప సర్పంచ్ మహేష్, టీడీపీ నేతలు మాల శివ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన ఈ చర్యలను గ్రామస్తులు అభినందించారు.



శ్రీ గంగాదేవి జాతర సందర్భంగా పారిశుద్ధ్య పనులు చేపట్టిన దృశ్యం



శ్రీ గంగాదేవి జాతర సందర్భంగా పారిశుద్ధ్య పనులు చేపట్టిన దృశ్యం

## రేపు నియోజకవర్గ కుంచిటిగ వక్కలిగల సమావేశం

### రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ..



**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
బేగార్లపల్లి గ్రామంలోని కుంచిటిగ వక్కలిగల కల్యాణమండపంలో శనివారం కుంచిటిగ వక్కలిగల సమావేశం నిర్వహిస్తునట్లు రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ తెలిపారు. మడకశిర నియోజకవర్గ కుంచిటిగ సంఘం పదవీకాలం జనవరి 24 వ తేది తో ముగియడంతో కొత్త కమిటీని ఎన్నుకోవడానికి ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గం కుంచిటిగ కులాభాందవులు అందరు ఈ కార్యక్రమం లో పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించాలని అయన కోరారు.





శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవమూర్తికి పూజలు నిర్వహిస్తున్న చిన్న రథోత్సవం దాత శివ రామే గౌడ శోభ కుటుంబీకులు
శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవాన్ని లాగుతున్న భక్తాదులు

# వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవం

### ఎస్పై వలిబాషా ఆధ్వర్యంలో బందోబస్తు..

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారికి సుప్రభాత సేవ, రుద్రాభిషేకం, అభిషేకం, పంచామృత అభిషేకం, కుంకుమార్చన , వివిధ రకాల పూజలు అర్చకులు నిర్వహించారు . కర్ణాటక రాష్ట్రం సిరా నియోజకవర్గం పెద్ద హోలీ కుంట గ్రామ వాసులు హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవ నిర్మించి ఇచ్చిన దాత శివ రామే గౌడ, సతీమణి శోభ కుటుంబీకులు శ్రీ సిద్దేశ్వర స్వామికి వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేయించి పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ, ఈ.వో నరసింహా రాజు ఆధ్వర్యంలో శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవ మూర్తిని మేళ తాళాలతో ఆలయం నుండి ఆలయ ఆవరణలో ఉన్న చిన్న రథోత్సవం వద్దకు తీసుకొని వచ్చారు. శ్రీ సిద్దేశ్వర స్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా పూజలు చేసి చిన్న రథోత్సవం పైకి కూర్చోబెట్టారు. శివ శివ శంభో శంకర అంటూ శ్రీ సిద్దేశ్వర స్వామి మహారాజ్ కు జై జై అంటూ పూలు ,పళ్ళు, బొరుగులు, బెల్లం , తదితర వాటిని చిన్న రథోత్సవం పై విశరీ తమ మొక్కుబడును తీర్చుకున్నారు. శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవాన్ని హంపన్న స్వామి దేవాలయం వరకు శివనామస్మరణతో భక్తులు లాగారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఎస్పై వలి భాష గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కుబడును తీర్చుకున్నారు.



వెండి కవచంలో దర్శనమిస్తున్న శ్రీ సిద్దేశ్వర స్వామి

**నేడు శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం**

శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కరే గౌడ ఈ.వో నరసింహారాజు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.





శ్రీ సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్.ఐ. వలిబాషా, సిబ్బంది.

# ధోబిఘూట్ జోలికొస్తే ఖబడ్దార్ ..

### దోభి ఘూట్‌పై అక్రమార్కుల కన్ను.. బిజెపి పట్టణ అధ్యక్షులు పాలెం రెడ్డి కిరణ్ కుమార్ ..

**ప్రొద్దుటూరు (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లెలో ప్రభుత్వం ద్వారా ఏర్పడిన దోభీఘాట్ పై అక్రమార్కుల కన్నుపడింది. స్థానిక కొత్తపల్లె పంచాయితీలో ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన దోభీఘూట్‌ను గ్రీన్ ల్యాండ్ విల్లా వారు ఆక్రమించే ప్రయత్నంలో దోభీఖానాకు తాళాలు వేశారు. దీంతో రజకులకు దోభీఖానాలోకి వెళ్లే మార్గం లేదు. విషయం తెలుసుకున్న రజకులు గురువారం ప్రొద్దుటూరు పట్టణ బిజెపి అధ్యక్షులు పాలెం రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. గ్రీన్ ల్యాండ్ కమిటీ సభ్యులు రజకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు 2003లో దోభీఖానాకు స్థలం కేటాయించి దోభీ నిర్మించి రజకులకు ఇచ్చారన్నారు. దానికి సంబంధించిన కరెంట్ బిల్ కూడా ప్రొద్దుటూరు మునిసిపాలిటీ వారే చెల్లిస్తూ రజకులకు తోడ్పాటుగా ఉన్నారన్నారు. 1.36 ఎకరాలు ఉన్న దోభిఖానను ఆక్రమించాలని ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దోభీఖానాను రజకులు వినియోంచుకొనేలా చూడాలని, సమస్యలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో రజకులకు దోభీ ఖానాలోనికి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బందిలు లేకుండా చూడాలని రజక సంఘం సభ్యులు , భారతీయ జనతాపార్టీ, తెలుగు దేశం, సీపీఎం నాయకులు కోరారు. జనతా పార్టీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పాలెం రెడ్డి కిరణ్,రజక సంఘం కమిటీ , టీడీపీ నాయకులు కలిసి కుల వృత్తిలో ఉన్న రజకులకు న్యాయం చేయాలని తహశీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ గౌరీశంకర్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గురు ప్రసాద్ , జిల్లా కార్యదర్శి బి.జయలక్ష్మి , టీడీపీ రమణ , ఓబీసీ జిల్లా అధ్యక్షులువెంకట్ నాయుడు , సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ , రజక సంఘం ప్రెసిడెంట్ పొట్టిపాటి బాబు , బీజేపీ, టీడీపీ , సిపిఎం నాయకులు,రజక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న రజకులు, బిజెపి నాయకులు
ు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్



ు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, రజకులు

## ఎమ్మెల్యేలతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం

### హాజరైన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కుటుంబ సభ్యులు ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 19 :**
ఉండవల్లి నివాసంలో అనంతపురం, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గాల కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి నారాలోకేష్ కుటుంబ సమేతంగా నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశంలో మడకశిర శాసనసభ్యులు, టి.టి.డి పాలక మండలి సభ్యులుసత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రాజు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజును ఆప్యాయతంగా పలకరించి, హత్తుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భార్యకు చీర అందిస్తున్న మంత్రి నారా లోకేష్





ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజును హత్తుకొన్న మంత్రి నారాలోకేష్




## అత్యాచార పాత్రలో నటించడం ఈజీ కాదు

తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు.

భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేశంలో రోజుకు సగటున నమోదవుతున్న 80 అత్యాచార కేసులను సూచిస్తూ ఈ చిత్రానికి 'అస్సి' (హిందీలో 80) అని పేరు పెట్టారు.

# మిరాకిల్ షూట్‌లో హెబ్బా పటేల్



టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిరాకిల్'. సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.............................................................................
..........................................................................................

## కేరళ స్టోరీ-2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ



మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




## విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్' . 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## హీరోగా ఎంట్రీ ఇస్తున్న రామమచరణ్ మేనేజర్ కొడుకు



టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటుంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన 'మ్యాడ్' ఫ్రాంచైజీలో రాబోతున్న 'మ్యాడ్ 3' చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్, ఫిట్‌నెస్‌లో కూడా దృషిక్ ఇప్పటికే మంచి పట్టు సాధించినట్లు సమాచారం.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.